# 39 మంది ఎఆర్ కానిస్టేబుల్‌లకు పదోన్నతలు : ఎస్పీ


హెడ్ కానిస్టేబుల్‌గా బ్యాండ్‌ను అతికిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి టౌన్, మే 6, ప్రభాతవార్త:** జిల్లాలోని ఆయా పోలీసు ఠాణాల్లో ఎఆర్ కానిస్టేబుల్‌లుగా విధులు నిర్వహిస్తున్న 39 మందికి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి కల్పిస్తూ జిల్లా ఎస్‌పి యం రమణ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతి పొందిన ఎర్ కానిస్టేబుల్‌లకు హెడ్ కానిస్టేబుల్ బ్యాడ్జీలు బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొంత కాలంగా పదోన్నతులకై ఎదురు చూస్తున్న కానిస్టేబుల్‌లు పదోన్నతి అందుకున్నారని, విధులను అంకిత భావంతో నిర్వహిస్తూ మరోమారు పదోన్నతులు పొందాలని సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

# బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ తన్వీర్


మంత్రి సమక్షంలో బాధ్యతలు స్వీకరిస్తున్న తన్వీర్

**జహీరాబాద్, మే 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యులుగా శనివారం మహమ్మద్ తన్వీర్ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో బాధ్యతుల స్వీ కరించారు. బాధ్యతలు స్వీకరించిన తన్వీర్‌ను మంత్రి హరీష్‌రావు ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.


రైతులకు పట్టాలను పంపిణీ చేస్తున్న మహిపాల్‌రెడ్డి

# 40 ఏళ్ల రైతుల కలలకు సాకారం

## 57 మంది దళితులకు పట్టాపుస్తకాల పంపిణీ
## రూ.1కోటి 63లక్షల పనులకు శంకుస్థాపనలు
## పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, మే 6, ప్రభాతవార్త:** 4 దశాబ్దాలుగా దళితులు కంటున్న కలలకు శనివారం సాకారం దక్కిందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన బుడగ జంగాల కమ్యూనిటీ హాల్, 3లక్షల 50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్, 50లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే ప్రారంభించారు. 20లక్షల రూపాలయతో నిర్మించనున్న అంగన్‌వాడి భవనం, 70లక్షలతో చేపట్టనున్న ముజిడి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. గ్రామంలోని సర్వేనంబర్ 434లో 40 ఏండ్ల క్రితం దళితులకు పంపిణి చేసిన భూమికి సంబంధించి 57 మంది లబ్దిదారులకు 36 ఎకరాల భూమి పట్టాపాసుపుస్తకాలు శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బాధతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెలిమెల పరిధిలో రెండు వార్డుల పరిధిలో 9 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తు చేశారు. అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా పాలన చేస్తున్నామన్నారు. అభివృద్దిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని మాజీ శాసన మండలి చైర్మన్ భూపాల్‌రెడ్డి సూచించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, తహసీల్దార్ జయ రాములు, కౌన్సిలర్లు పట్లోళ్ల రవీందర్‌రెడ్డి, సుచరిత కొమరయ్య, బాలాజీ, శ్రీశైలం యాదవ్, లచ్చిరాం నాయక్, శంషాబాద్ రాజు, మాజీ సర్పంచులు విఠల్‌రెడ్డి, సోమిరెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

## మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

**శివ్వంపేట, మే6 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అహర్నిషలు కృషి చేస్తుందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్నారని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం శివ్వంపేట మండలంలో పర్యటించిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు వై.రమణాగౌడ్ అధ్యక్షత వహించారు. కొంత కాలంలో అనేక విధాలుగా సేవలు అందిస్తున్న చైర్మన్ వెంకట్రామిరెడ్డిని ఎంపీ ప్రభాకర్‌రెడ్డి అభినందించారు. సేవా కార్యక్రమాలు అందించడంలో శివ్వంపేట మండలం కీలక పాత్ర పోషించడం గొప్ప విషయంలో ఆయన అభివర్ణించారు. మరో 20 సంవత్సరాలు కూడా ఈ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలోనే అధికారం ఉంటుందని ఆయన అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, అన్ని రాష్ట్రాల్లో కూడా కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ బలోపేతం అవుతుందని ఎంపీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, శివ్వంపేట, వెల్దుర్తి ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, రమేష్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, సర్పంచుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్‌రెడ్డి, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆకుల ఇందిర శ్రీనివాస్, మర్రి సత్తిరెడ్డి, బీసీ సెల్ అ ధ్యక్షులు జి .శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు కన్నారం దుర్గేష్, బాలమణి నరేందర్, బాబురావు, బోళ్ల భారతి భిక్షపతి, అనూష అశోక్‌గౌడ్, సోని రవినాయక్, నాయకులు నాగేశ్వరరావు, ఉప్పరి సంతోష్‌కుమార్, రాజశేఖర్‌గౌడ్, కృష్ణారావు, జగన్‌రెడ్డి, వాకిటి వీరారెడ్డి, వీరస్వామి, చెల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చింత ప్రభాకర్

# ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

## మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట, మే 6, ప్రభాతవార్త:** ప్రత్యేక అభివృద్ధి నిధులతో పట్టణంలో పలు అభివృద్ధి పనులకు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, టిఎస్‌హెచ్‌డిఎస్ చైర్మన్ చింత ప్రభాకర్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని దుర్గమ్మ గుడి నుంచి అయ్యప్పస్వామి ఆలయ వరకు సిసి రోడ్డు, గాంధీ చౌక్ నిర్మాణానికి శ్రీకారం చేశారు. 356లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు నిర్వహించనున్నట్లు చింత ప్రభాకర్ వివరించారు. మెప్మా ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద స్టీల్ బ్యాంక్ ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్ పులిమామిడి రాజు, పిల్లోడి విశ్వనాథం, ఇంద్రమోహన్‌గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, చౌదరి ప్రకాశ్, కోడూరి అంజయ్య, సాతని శ్రీశైలం, చీల మల్లన్న, మోబిన్, విరేశం, సత్యం, నసీరుద్దీన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## -ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న నీలి కుల సంఘం బాధ్యులు

**పెద్దశంకరంపేట, మే6 ప్రభాతవార్త:** అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రియాంక కాలనీలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజతో పాటు నీలి కుల సంఘం, పద్మశాలి సంఘం నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ అగ్ర భాగాన ఉందని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. అదేవిధంగా మండలంలోని అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయంతో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎంపీపీ జంగం శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షు లు మురళీ పంతులు, పట్టణ సర్పంచ సత్యనారాయణ, ఎంపీ టీసీ వీణ సుభాష్‌గౌడ్, నాయకులు ఆర్ఎన్. సంతోష్ కుమార్, పున్నయ్య, నారాయణ, లక్ష్మణ్, ఆయా కుల సంఘాల బాధ్యు లు గుజ్జరి కనకరాజు, దశ్వంత్, రమేష్, డాక్టర్ అనిల్ తదితరు లు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో మరో పశువైద్య కళాశాల

## 30 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం
## నేడు మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా శంకుస్థాపన


పశువైద్య కళాశాల నమూన చిత్రం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మంత్రి తన్నీరు హరీష్‌రావు కృషితో సిద్దిపేట విద్యా క్షేత్రంగా విరాజిల్లుతుంది. సిద్దిపేట సిగలో..మరో విద్యా మణిహారం పశువైద్య కళాశాల ఏర్పాటు కానుంది. గత సిఎం పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు సిద్దిపేటకు పశు వైద్య కళాశాల మంజూరు కావడంతో ఈనెల 7న రాజీవ్ రహదారి సమీపంలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రాంతంలో 30 ఎకరాల విస్తీర్ణంలో రూ.180 కోట్లతో పశువైద్య కళాశాల నిర్మాణంకు మంత్రులు తన్నీరు హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు.

### యేటా 80 సీట్లతో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ప్రతిపాదనలు

రాష్ట్రంలో పశుసంపద పెరగడంతో గొప్ప విప్లవాత్మక మార్పు తెచ్చిన సిఎం కెసిఆర్ మూగా జీవాలకు వైద్యం అందించే గొప్ప సంకల్పంతో పశు వైద్య విద్యకు ప్రోత్సాహాన్ని ఇస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో హైదరాబాద్, కోరుట్ల, వరంగల్ ఉన్న మూడు పశు వైద్య కళాశాలల ద్వారా సుమారు 240 మంది పశు వైద్యులుగా ఉత్తీర్ణులు అవుతున్నారు. రాష్ట్రంలో ఉన్న పశు సంపద పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని సరిపడా పశు వైద్యులను తీర్చి దిద్దడానికి ఈ కళాశాలను ఏర్పాటు చేస్తున్నారు. సిఎం కెసిఆర్ హామీ మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో సిద్దిపేటలో పశువైద్య కళాశాల ఏర్పాటు కాబోతుంది. ఈ కళాశాలకు కావాల్సిన ఏర్పాటుకు అవసరమైన 30 ఎకరాల స్థలం కూడా మంజూరు చేయగా ఈనెల 7న కళాశాల భవనం, బాలురులు, బాలికల హాస్టల్ భవనాలకు మంత్రులు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కళాశాలలో బ్యాచలర్ అఫ్ వెటర్నరీ సైన్స్, పశుసంవర్ధక కోర్స్‌లు యేటా 80 మంది విద్యార్థులు చేర్చుకోనున్నారు.

### అనుమతులకు ప్రతిపాదనలు.. వచ్చే విద్యా సంవత్సరంకు ఏర్పాట్లు

ఇప్పటికే ఈ కళాశాలకు విశ్వ విద్యాలయం ప్రత్యేక అధికారిని నియమించింది. ఈ కళాశాలకు కావాల్సిన వివిధ అనుమతుల కోసం భారత పశు వైద్య మండిలికి ప్రతిపాదనలు పంపగా తనిఖీ బృందం కళాశాల బౌలిక వసతులను పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సిద్దిపేటలో పశువులకు వైద్య అందించే కళాశాల మంజూరు కావడంతో మంత్రి తన్నీరు హరీష్‌రావు సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తున్నామన్నారు.

# పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల సహాయం అందించాలి

## టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న టిపిటిఎఫ్ నాయకులు

**సిద్దిపేట రూరల్, మే 6,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసని వడగండ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల అర్థిక సహాయం అందించి అదుకోవాలని టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు జి.తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని టిపిటిఎఫ్ భవన్‌లో జిల్లాశాఖ అధ్యక్షులు సి.హెచ్. విజయేందర్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వడగండ్ల వానతో ధాన్యం కొనుగోలు కేంద్రాలో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి మద్దతు ధరను చెల్లించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 5 యేండ్లకోమారు వేయాల్సిన వేతన సవరణ సంఘాన్ని వెంటనే ప్రకటించాలన్నారు. మూడు విడతులుగా రావాల్సిన కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నత్తులు చేపట్టి వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. కెజిబీవిలో 8 యేండ్లు నిండిన ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలన్నారు. టెన్త్ మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులకు వెంటనే డబ్బులు విడదల చేయాలన్నారు. 317 బాధితుల ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం విద్యరంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో టిపిటిఎఫ్ నాయకులు రాములు, మల్లికార్జున్, జానకీరాములు, పద్మయ్య, తిరుపతి, విష్ణువర్దన్, నరసింహ్మారెడ్డి, శివాజి, మల్లేశం, సత్యకృష్ణ, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువకుడిని చంపిన 9 మంది రిమాండ్

**జహీరాబాద్, మే 6, ప్రభాతవార్త:** ఇనుప చువ్వలను దొంగలించాడనే అనుమానంతో యువకుడిని చంపేసిన వ్యక్తులను అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... పట్టణంలోని బాగారెడ్డిపల్లికి చెందిన మహేష్ (32) పాత ఇనుప సామాగ్రిని అమ్ముకుం టూ జీవనాన్ని సాగిస్తున్నాడన్నారు. శుక్రవారం ఉద యం రంజోల్ గ్రామంలోని శిల్ప వెంచర్‌లో వెంచర్‌లో బసంతపూర్ ఎల్లారెడ్డికి సంబంధించిన ఇంటి ఇనుప సీకులను దొంగలించా డని నెపంతో బసంతపూర్ ఎల్లారెడ్డి 8 మందితో కలిసి మహే ష్‌ను స్థంభంకు కట్టేసి తీవ్రంగా దాడి చేయడంతో మహేష్ అక్క డికి అక్కడే మృతి చెందాడన్నారు. మృతుడి భార్య హైద్రాబాద్ రాజేశ్వరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శనివారం ఎల్లారెడ్డితో పాటు 8 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపి నట్లు ఎస్ఐ పరమేశ్వర్ వివరించారు.

# కాన్గల్ పెద్దమ్మ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎంపి

**తొగుట, మే 6, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ అధ్వర్యంలో తెలంగాణలో పల్లె సీమలు అభివృద్ధిలో దేశానికే అదర్శంగా నిలుస్తున్నాయని మెదక్ ఎంపి, జిల్లా బిఅర్ఎస్ అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కాన్గల్‌లోని పెద్దమ్మ దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సిఎం కెసిఅర్ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు శ్రీకాంత్‌రెడ్డి, కొమురయ్య, హరికృష్ణారెడ్డి, ప్రేమల చంద్రారెడ్డి, నర్సింలు, రాంరెడ్డి, స్వామి, ఎం.డి.కలీమొద్దీన్, మల్లారెడ్డి, హన్మంతరెడ్డి, శ్రీధర్, మల్లయ్య, బైరయ్య, రాజు, స్వామి, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుంది

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, మే6 ప్రభాతవార్త:** జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొన సాగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో అధికార యంత్రాంగం యావత్తు రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తూ వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పిస్తున్నామని అన్నారు. ధాన్యం సేకరణలో రైతులకు ఏచిన్న ఇబ్బంది సైతం తలెత్తకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నిత్యం మానిటరింగ్ చేస్తూ సమస్యలను అధిగమిస్తున్నామన్నారు. అదేవిధంగా తరచూ మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ కేంద్రాల నుండి ధాన్యం వచ్చిన వెంటను దించుకొని ట్రక్ షీట్ అందజేయాలని, లారీలను వెయిటింగ్‌లో పెట్టవద్దని, హామీలలను అధిక సంఖ్యలో పెట్టుకోవాలని, ధాన్యం భద్రపరుచుటకు స్థలం ఏర్పాటు చేసుకోవాలని సూచించామన్నారు. ఎక్కడా గన్నీ సంచుల కొరత రాకుండా ప్రతి రోజు మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కాగా 2021-22 యాసంగికి సంబంధించి ఎఫ్‌సీఐకి, పౌర సరఫరాల శాఖకు పెండింగ్‌లో ఉన్న 69,253 మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను రోజువారీ లక్ష్యం మేరకు ధాన్యం మరాడించి పది రోజుల్లోగా డెలివరీ చేయాలని, డిఫాల్ట్ అయిన వారిపై చర్యలు తీసుకుంటామని రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్లర్లను హెచ్చరించారు. ఇంత వరకు జిల్లాలో 358 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3,371 మంది రైతుల నుండి సుమారు 30 కోట్ల విలువ గల 14,542 మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి 3 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేశామన్నారు. త్వరితగతిన టాబ్ ఎంట్రీ పూర్తి చేసి మిగతా రైతుల ఖాతాల్లో కూడా డబ్బులు వేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం అందించనుందని అన్నారు.

# కొడుకులు తమ బాధ్యత మరచిపోవద్దు

## -హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్


పొట్లపల్లి గ్రామంలో ఎల్లమ్మగుట్టవద్ద వెంటకయ్య మృతి చెందిన స్థలాన్ని పరిశీలిస్తున్న హుస్నాబాద్ ఏసిపి సతీష్

**హుస్నాబాద్,మే6,ప్రభాతవార్త :** మనస్థాపానికి గురై కుమిలిపోయి ఆ తండ్రి ఆత్మాహుతి చేసుకున్న సంఘటనపై శనివారం హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలోని ఎల్లమ్మగుట్ట వద్ద సంఘటనాస్థలాని పరిశీలించి పరిశోధన నిర్వహించారు.పొట్లపల్లి గ్రామానికి చెందిన మెడబోయిన వెంకటయ్య తన కన్న కుమారులైన ఆ నలుగురి తనని పంచుకోవడం వల్లనే ఆత్మాహుతికి ఒడిగట్టినట్లు నేరపరిశోధనలో పోలీసులు నిర్ధారణకు వచ్చారు.అయితే ఈ నలుగురు కుమారుల్లో ఒక కుమారుని వద్ద ఉండటం ఇష్టంలేక వెంకటయ్య మనస్థాపానికి గురైనట్లు పోలీసులు విచారణలో స్పష్టతకు వచ్చారు.వెంకటయ్య తాను సంపాదించిన నాలుగు ఎకరాను కన్న కొడుకులకు పంచి ఇచ్చినట్లుగానే తనను పోషణ నిమిత్తం పంచుకోవడం నచ్చక అందునా ఒక కుమారుడి వద్ద ఉండటం నచ్చక ఎల్లమ్మగుట్ట వద్ద తాటికమ్మలను పోగు చేసుకుని నిప్పంటించుకున్నట్లు విచారణలో స్పష్టమైనట్లు ఏసిపి వాసాల సతీష్ వివరించారు.తమను కన్న తల్లితండ్రుల యోగక్షేమాలను మరిచి వ్యవహరించడం బాధాకరమని ఆయన అంటూ కొడుకులుగా తమ బాధ్యతని కూడా సంపూర్ణంగా నిర్వహించాలని సూచించారు.

# అప్పులు తీర్చేందుకు దొంగతనాలు చేస్తున్న యువకుడు

## బంగారం, నగదు, వాచీలు స్వాధీనం
## మాదాపూర్ డిసిపి శిల్లవల్లి


పోలీసుల అదుపులో దొంగనం చేసిన కార్పెంటర్ రాకేష్‌కుమార్

**రామచంద్రాపురం, మే 6, ప్రభాతవార్త:** చెల్లెలు పెళ్లికి చేసిన అప్పులు తీర్చేందుకు ఆ యువకుడు చోరికి పాల్పడి కటకటాల పాలైన సంఘటన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం పోలీసు ఠాణా పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాదాపూర్ డిసిపి శిల్పవల్లి ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. డిసిసి శిల్లపవల్లి మాట్లాడుతూ బీహార్ రాష్ట్రానికి చెందిన రాకేష్‌కుమార్ మండల్ (23) నగరానికి వలస వచ్చి కాప్రాలో నివాసం ఉంటూ కార్పెంటర్‌గా పనులు చేసుకుం టూ కుటుంబాన్ని పోషిస్తున్నాడన్నారు. తన చెల్లిలి పెళ్లికి చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక సతమతమవుతున్న రాకేష్ కుమార్ దొంగతనమే సరైన మార్గమని ఆలోచించి రామచంద్రాపురంలోని ఎస్బీఎస్వీ అవతార్ అపార్ట్‌మెంట్‌లో కార్పెంటర్ పనులు చేస్తూండగా అపార్ట్‌మంట్‌లో విష్ణు తేజా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఫ్లాట్ తాళి వేసి ఉండటాన్ని గమనించిన రాకేష్‌కుమార్ అదే అదునుగా భావించి కిటకి గ్రిల్ తొలగించి ఇంట్లోకి చొరబడి బీరువాలో భద్రపర్చిఉన్న బంగారం నగలు, 2 వలువైన చేతి గడియారాలు, 15వేల రూపాయల నగదును తస్కరించాడన్నారు. ఏప్రిల్‌లో జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి వెళ్లిన విష్ణు తేజ మే 1వ తారీఖున తన ఫ్లాట్‌కు చేరుకోగా కిటకీ గ్రిల్ తీసి ఉండటాన్ని, బట్టలు చిందర వందరగా ఉండటాన్ని గమనించి బీరువాను పరిశీలించగా దొంగతనం జరిగినట్లు తెలుసుకున్నాడన్నా రు. 1వ తారీఖున రామచంద్రాపురం పోలీసులకు విష్ణు తేజ ఫిర్యాదు చేశాడన్నారు. చోరి జరిగిని తీరును గమనించిన పోలీసులు అదే అపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న కార్పెంటర్ రాకేష్‌కుమార్‌నున అదుపులోకి తీసుకుని విచారణ చేయగా దొంగతనం చేసింది తానేఅని ఒప్పుకున్నాడని, దొంగలించిన బంగారం, నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

# బిఎస్పీ బహిరంగ సభను విజయవంతం చేయండి

## -బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు ఓంప్రకాష్

**జగదేవ్‌పూర్, మే 6 (ప్రభాతవార్త):** నేడు సరూర్‌నగర్‌లో జరిగే బిఎస్పీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా బిఎస్పీ ఉపాధ్యక్షుడు కటికెల ఓంప్రకాష్ అన్నారు. శనివారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగులు, మేధావులు బిఎస్పీ నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలిపారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

**పాల్గొన్న ఎమ్మెల్యే,రాజకీయ ప్రముఖులు**

**నందిగామ మే6,ప్రభాతవార్త :**

నందిగామ మండలం అప్పరెడ్డి గూడ గ్రామంలో టిఅండ్‌డి అభివృద్ధి నిధులు 2 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ను శనివారం ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌తో కలిసి విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆమె అప్పరెడ్డిగూడ, కుమ్మరి కుంట, చెర్ల అంతిరెడ్డి గూడ,పారిశ్రామిక వాడ ఫీడర్ చానళ్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్,ఎంపిపి ఎం.ప్రియాంక ,మాజీ ఎంపిపి ఎం.శివ శంకర్ గౌడ్, అప్పరెడ్డిగూడ, సర్పంచ్ జె.కె నర్సింలు,జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి,సర్పంచ్‌లు జెట్టకుమార్,చెగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్,మాజీ చైర్మన్ ఎం.విఠల్,నాయకులు బుయ్యనీ వీరేందర్ గౌడ్,సర్పం చ్ ఎనుగొండ రమేష్ గౌడ్,నందిగామ సింగిల్ విండో చైర్మన్ రాజ్ గోపాల్,అప్పరెడ్డిగూడ వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాచవాని సింగారం గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి

**ఘట్‌కేసర్ రూరల్, మే 6, ప్రభాతవార్త:**

మండలంలోని కాచవాని సింగారం గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు మంత్రి మల్లారెడ్డిని శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. కాంతి దీప కాలనీలో మౌళిక సదు పాయాల కల్పన కొరకు పది లక్షల నిధులు తక్షణమే కేటాయిం చాలని మంత్రి మల్లారెడ్డిని కోరినట్లు తెలిపారు. గ్రామంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గ్రామాభివృద్ధి జరుగడం లేదని గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా మంత్రి ఫండ్ నుండి నిధులు కేటాయించాలని కోరుతూ సర్పంచ్ వెంకట్ రెడ్డి కోరారు. సర్పంచ్ విజ్ఞప్తి మేరకు మంత్రి నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్‌తో పాటు కాంతి దీప కాలనీవాసులు పాల్గొన్నారు.

## మైలారం గ్రామానికి చెందిన నర్సింలుకు డాక్టరేట్

**ధారూర్ మే6,ప్రభాతవార్త :**

ధారూర్ మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన పెండ్యాల నర్సింలుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. గద్వాల్‌లో డిగ్రీ కళాశాలలో కామర్స్ డిపార్ట్‌మెంట్ విభాగ అధిపతిగా మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రధానం చేసిన డాక్టరేట్ కస్టమర్ సాటిస్ఫాక్షన్ నెట్‌వర్క్స్ రూరల్ ఏరియా ఆఫ్ కామారెడ్డి డిస్ట్రిక్ట్ కాంపిటిటివ్ బిట్వీన్ బిఎ స్ఎన్ ఎల్అండ్ రిలయన్స్ జీయో అనే అంశాలపై ప్రొఫెసర్ డాక్టర్‌పై కృష్ణ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో చేసిన పరిశోధ నలకు గాను నరసింహులు అరుదైనం గౌరవం దక్కిందని అ న్నారు.పెండ్యాల నర్సింలు నిరుపేద కుటుంబానికి చెందిన వాడు చిన్నతనం నుంచి ప్రభుత్వ పాఠశాల వికారా బాద్ జిల్లా హెచ్ఎస్‌లో చదివి ఇంటర్, డిగ్రీ ఎస్ఎస్ కళాశాలలో విద్యా భ్యాసం చేశారు.పిజి ఉస్మానియా యూనివర్సిటీలో ఎమ్‌కం యూజిసి నెట్,పిహెచ్‌డి.యూనివర్సిటీలో కంప్లీట్ చేసి నేడు ఆయన డాక్టరేట్ అందుకోవడంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.విద్యతోనే ఏదైనా సాధ్యమని డాక్టరేట్ పొం దిన పెండ్యాల నర్సింలు నిరూపించడని మండల వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## నిరుద్యోగ యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలి

**-కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జయకృష్ణ**

**బొంరాస్‌పేట్,మే6,ప్రభాతవార్త :**

హైదరాబాద్‌లో నిర్వహించే నిరుద్యోగ యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ బొంరాస్‌పేట మండల మాజీ అధ్యక్షులు జయకృష్ణ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ నెల 8వ తేదిన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో సాయంత్రం 4గంటలకు జరిగే ఈ బహిరంగ సభకు కాంగ్రెస్‌పార్టీ ఏఐసీసీ ప్రధానకార్యదర్శి నాయకురాలు ప్రియంకగాంధీ పాల్గోనడం జరుగుతుందని అన్నారు.ఈ సభకు బొంరాస్‌పేట్ మండల యువత,నిరుద్యోగులు,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకట్‌రాములు గౌడ్,రాజేష్‌రెడ్డి, అంజిల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, రాములు, కిష్టప్ప, మల్లీఖార్జున్, దేశ్యానాయక్, మల్లేష్, నర్సింహానాయుడు,బాబుమీయా,తదితరులు పాల్గోన్నారు.

## అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ తెలంగాణ

**- మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**కొందుర్గు, మే 6, (ప్రభాతవార్త):**

అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మహాదేవ్‌పూర్ గ్రామంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో కలిసి 15 లక్షల వ్యయంతో నిర్మించే బీసీ కమ్యూనిటీ భవనం నిర్మాణపు పనులకు ఆమె శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందు తుందని కొనియాడారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధితో పాటుకుల వృత్తుల అభివృద్ధికి ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. జడ్పీ వైస్ ఛైర్మన్ గణేష్, సర్పంచు గుర్ల రాంచంద్రయ్య, విండో ఛైర్మ న్ దామోదర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, రామకృష్ణా, రాజారామేశ్వర్‌రెడ్డి, గణేష్, రవీందర్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా మల్లేశం

**పూడూరు, మే 6, ప్రభాతవార్త :**

పూడూరు మండల వడ్డెర సంఘం అధ్యక్షునిగా చీలాపూర్ గ్రామానికి చెందిన వడ్డె మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండలంలోని పోతిరెడ్డిగూడకు చెం దిన రాజ్‌కుమార్ ఉపాధ్యక్షులుగా,ప్రధాన కార్యదర్శిగా గణేష్ బాకాపూర్, కార్యదర్శులుగా పూడుగుర్తి,చీలాపూర్ గ్రామాలకు చెందిన కాశీనాథ్, వెంకట య్యలు,కోశాధికారిగా చీలాపూర్ గ్రామానికి చెందిన నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు మల్లేశం మాట్లాతూ...వడ్డెర జాతుల హక్కుల సాధనకోసం కృషిచేస్తానని పేర్కొన్నా రు.అనంతరం వడ్డెర కులస్తుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పూడూరు తహశీల్దారు కార్యాలయంలో సంఘ సభ్యులతో కలిసి వినతి పత్రా న్ని అందజేశారు.

## వాలీబాల్ వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### సీఐ లింగయ్య

**యాచారం, మే 6 ప్రభాతవార్త**

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ సహకారంతో నిర్వహిస్తున్న వాలీబాల్ వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సీఐ లింగయ్య పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థులు, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చింతపట్ల గ్రా మంలో చాలా మంది రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు ఉన్నారన్నారు. విద్యార్థులు, యువత దృష్టి నిరంతరం విద్య, క్రీడలపై ఉండే విధంగా ఎల్ల ప్పుడూ మంచి మంచి కార్యక్రమాలు చేపట్టే వ్యాయామ ఉపాధ్యాయులు, మన ఊరు - మన బడి స్థాపకులు మహ్మద్ సాబేర్‌ను ఈ సందర్భంగా అభి నందించారు. అనంతరం మహ్మద్ సాబేర్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం నెల రోజులు కొనసాగుతుందని, ప్రతి రోజు ఉదయం రెండు గంటలు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కోచింగ్ క్యాంపును చింతపట్ల గ్రామస్తులే కాకుండా పరిసర గ్రామాల క్రీడాకారులు కూడా వినియోగించుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాలు తమ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొన డానికి ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా యువజన క్రీడా అధికారి వెంకటేశ్వర్లు, సీఐ లింగయ్యకు ఆయన ధన్యవాదాలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ భిక్షపతి, కరుణాకర్‌రెడ్డి, యశ్వంత్, సాయి, దేవరాజ్, సిద్దార్థ్, శివ, గణేష్, మనోజ్, సుందర్, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పిచ్చోడు అని మేం అనలేమా...!

## హౌజ్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి




మాట్లాడుతున్న శ్రీరామ్‌చక్రవర్తి

**హుస్నాబాద్‌రూరల్,మే6,ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఓ పిచ్చోడు..తన మంత్రివర్గం కూడా పిచ్చోల్లే అని మేం అనలేమా.. కానీ అది విజ్ఞత కాదు అని బిజెపి నేత హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మెన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు.శనివరం రోజున పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజున బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,ప్రధానమంత్రి మోడీపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.తాము కూడా మంత్రి కేటీఆర్‌ను పిచ్చోడు మాట్లాడినట్లే మాట్లాడారని,ఆయన తండ్రి లాగే తాగొచ్చి మాట్లాడారని అనవచ్చని కానీ అది తమ సంస్కారం కాదన్నారు.ఢిల్లీ లిక్కర్ స్కాంలో తన సోదరి వ్యవహారంపై మాట్లాడకుండా,అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాలలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడకుండా మతిస్థిమితం కోల్పోయి కేటీఆర్ మాట్లాడారన్నారు.ప్రధానీ మోడీ,బండి సంజయ్‌ల గురించే మాట్లాడే హక్కు బిఆర్ఎస్ ప్రభుత్వానికి,మంత్రి కేటీఆర్‌కు లేదని వారు కూడా కేటీఆర్ లాగానే ప్రజల ఓట్లతో గెలిసిన వ్యక్తులే అని గుర్తుంచుకుని మాట్లాడాలన్నారు.హుస్నాబాద్‌కు వచ్చిన మంత్రి కేటీఆర్‌ను బిజెపి నాయకులు అడ్డుకుంటే అడ్డుకోవడానికి కారణమేంటని ఎమ్మెల్యేను అడిగితే తెలియదని చెప్పడం ఆయన సోయి లేని తనానికి నిదర్శనమన్నారు. ఈ ప్రాంత ప్రజల పట్ల మంత్రి కేటీఆర్ ధోరనిని వ్యతిరేకిస్తూ,ఈ ప్రాంతం పట్ల వారికున్న చిన్నచూపును ఎత్తి చూపేందుకే ఆయన కాన్వాయ్‌ని అడ్డుకున్నారన్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపిగా బండి సంజయ్ వందల కోట్లు తీసుకొచా ్చరని,అసలు రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. గజ్వేల్,సిద్దిపేట, సిరిసిల్లలో జరిగిన అభివృద్ధి హుస్నాబాద్‌లో ఎందుకు జరగలేదని ప్రశ్నిం చారు. అక్కడి అభివృద్ధి ఇక్కడి అభివృద్ధి చూసేందుకు హుస్నాబాద్ అంబేద్క ర్ చౌరస్తాలో మూడు బస్సులు పెట్టి ప్రతిపక్ష నాయకులను, పాత్రికేయులను తీసుకెల్లేందుకు తాము సిద్ధమని సవాల్ విసిరారు.అసలు హుస్నాబాద్‌కు ఏం చేశారని బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని ప్రజలు అడుగుతున్నారని, డబుల్‌బెడ్ రూం ఇండ్ల విషయంలో,దళితబంధు విషయంలో,ధాన్యం కొనుగోలు విషయంలో ఆ పార్టీ నాయకులు కమీషన్లు తీసుకున్నారని వారి పూర్తి చిట్టా తమవద్ద ఉందన్నారు.చివరకు శుక్రవారం రోజున నిర్వహించిన బహిరంగ సభకు కూలీలను,మహిళలను బెదిరించి తీసుకొచ్చారని ఆరోపించారు.గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కాకపోయేందుకు నిర్వాసితుల పట్ల ప్రభుత్వ నిర్లక్షమే కారణమన్నారు. పూర్తికాని ప్రాజెక్టును పూర్తయిందని ఎలా అబద్దం చెబుతున్నారని,ప్రాజెక్టు పూర్తయితే మొదట సంతోషించేది తామే అన్నారు.రానున్న ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో ఎగిరేది బిజెపి జెండానే అని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పర్టీ జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్,నాయకులు లక్ష్మారెడ్డి,జనగామ వేణుగోపాల్‌రావు,కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత,మ్యాదరబోయిన వేణుయాదవ్,పార్టీ మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్,లక్ష్మినారాయణ,మహేందర్,స్వరూప,కర్ణకంటి నరేష్,కందుకూరి సతీష్, సమ్మయ్య, శ్రీనివాస్,సంపత్‌నాయక్, పోలోజు రవిందర్,రాంప్రసాద్, బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు బొప్పిశెట్టి భీమేశ్వర్,అక్కు శ్రీనివాస్,గుగులోతు రాజునాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ బిఆర్ఎస్ బహిరంగ సభలో బిజెపి అధ్యక్షుడు,కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌పై వ్యక్తిగతంగా విమర్శించడాన్ని ఖండిస్తూ ఆ పార్టీ నాయకులు శనివారం రోజున పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పర్టీ జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్,నాయకులు లక్ష్మారెడ్డి, జనగామ వేణుగోపాల్‌రావు,కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత,మ్యాదర బోయిన వేణుయాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్,లక్ష్మినారాయణ, మహేందర్,స్వరూప,కర్ణకంటి నరేష్,కందుకూరి సతీష్,సమ్మయ్య ,శ్రీనివాస్, సంపత్‌నాయక్,పోలోజు రవిందర్,రాంప్రసాద్,బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు బొప్పిశెట్టి భీమేశ్వర్,కొయ్యడ కార్తీక్,అక్కు శ్రీనివాస్,గుగులోతు రాజునాయక్,రైనానాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలిస్తున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ తదితరులు

## తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్**

**నర్సాపూర్, మే 6.ప్రభాతవార్త:** ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున రైతులు ఎవ్వరు అధైర్య పడవద్దని ప్రభుత్వం తడిసిన ప్రతి దాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మండల పరిదిలోని మహ్మదాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం యొక్కనాణ్యత, తేమ శాతం కేంద్రంలో వసతులు పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తడిసిన ధాన్యమైనా సరే చివరి గింజ వరకు కొరుగోలు చేయడం జరుగుతుందన్నారు.రైతులు దాన్యాన్ని ఆరబెట్టి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తీసుకువచ్చి క్రమ పద్దతిలోధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని ఆయన సూచించారు. కేంద్రం నుండి ఏరోజు ధాన్యాన్ని ఆ రోజు మిల్లులకు తరిలిస్తు అదేరోజు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి రైతులకు సకాలంలో డబ్బులు వారి బ్యాంక్ ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు, సిబ్బందికి జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి శ్రీనివాస్ సూచించారు. ఈకార్యక్రమంలో ఏపిఎం గౌరిశంకర్, గ్రామ సర్పంచ్ మూడ్ పద్మ శంకర్, వార్డు సభ్యులు మోత్యానాయక్,గ్రామస్తులు బిక్కునాయక్,తుకారాం,గన్య,దనరాజ్, గ్రామ సంఘం కమిటీ సభ్యులు నాగమణి తదితరులున్నారు.

## ఇద్దరి మధ్య గొడవ.. యాసిడ్‌తో దాడి

**నారాయణఖేడ్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలోని విజయ్ జేర్సి డైరీ పంచగామ కమాన్ వద్ద గల పాల డైరీలో పనిచేస్తున్నారు. ఇద్దరి యువకుల మధ్య మాట మాట పెరిగి గొడవకు దారి తీసింది. వివరాల్లోకి వెళితే నారాయణఖేడ్ మండలంలోని పైడిపల్లికి చెందిన దత్తు, నాగల్‌గిద్దా మండల కేంద్రానికి చెందిన అజయ్‌లు ఇద్దరు డైరీఫామ్‌లో పనిచేస్తున్నారు. ఇద్దరి మధ్య గొడవ జరగడంతో దాడి చేసుకున్నారు. ఈ క్రమంలో అజయ్‌పై దత్తు యాసిడ్‌తో దాడి చేశాడు. స్థానికులు అజయ్‌ని వెంటనే స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వారిని హైదరాబాద్‌కు చికిత్స నిమిత్తం పంపించారు. నాగిల్‌గిద్దా మండల కేంద్రానికి చెందిన అజయ్, దత్తులు ఒకేచోట పనిచేస్తున్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని విచారణ చేపట్టారు.

## 8న ప్రియంక గాంధీ సభను జయవంతం చేయండి

**-టిపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్**

**రామచంద్రాపురం, మే 6, ప్రభాతవార్త:** ఈ నెల 8వ తారీఖున హైద్రాబాద్‌లో నిరుద్యోగ జంగ్ సైరన్ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ పాల్గొననున్న సభను విజయం వంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరోద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని టిపిసిసి ఉపాధ్య క్షులు గాలి అనిల్‌కుమార్ సూచించారు. శనివారం రామంచంద్రాపురం పట్టణం లోని అశోక్‌నగర్‌లోని తన నివాస గృహంలో గాలి అనిల్‌కుమర్ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్ గ్రౌండ్‌లో సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రియాంక గాంధీ హాజరవుతున్నట్లు, అందుకు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరుకుని సభను విజయవంతం చేయాలని అనిల్‌కుమార్ సూచించారు.

## ఎస్సీ వర్గీకరణపై మాయావతి సానుకూల ప్రకటన చేయాలి

**శంకర్‌పల్లి, మే 6, ప్రభాతవార్త :** బీఎస్పీ అధినేత్రి మాయావతి ఎస్సీల వర్గీకరణకు సానుకూల ప్రకటన చేయాలని ఎమ్మార్పీఎస్ శంకర్‌పల్లి మండల ఇంచార్జ్ కాడిగళ్ల ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం శంకర్‌పల్లి మండల ఇంచార్జ్ కాడిగళ్ల ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.శనివారం శంకర్‌పల్లి స్థానిక అతిథి గృహంలో విలేకరుల సమావేశం మాట్లాడుతూ.... తెలంగాణ భరోసా సభకు ఈనెల 7న హైదరాబాద్ వస్తున్న మాయావతి ఎస్సీ రిజర్వేషన్లను బలపరుస్తూ ప్రకటేన చేయాలని ఎవరు జనాభా ఎంతో వారికి అంత వాటా ఉండాలని కాన్సిరాం సిద్దాంతమని దానికి పార్టీ కట్టుబడి ఉంటే వెంటనే మద్దతు తెలిపాలన్నారు. జనాభా ప్రతిపాధికన రిజర్వేషన్లు వర్గీకరించి అన్ని కులాలకు సమ న్యాయం చేయాలని మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్యమం జరుగుతుందన్నా రు. వర్గీకరణ సామాజిక న్యాయం నిలువెత్తు నిదర్శమన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌కు వస్తున్న మాయావతి ఎస్సీ వర్గీకరణ మీద సానుకూల ప్రకటన చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎ మ్మార్పీఎస్ జిల్లా నాయకులు లక్ష్మయ్య, నర్సింలు, గంగయ్య, శ్రీను, ఎమ్మార్పీఎస్ శంకర్‌ప ల్లి మండల ప్రధాన కార్యదర్శి శివకుమార్, మండల నాయకులు వంశీ, మనోజ్ ఉన్నారు.



నర్సాపూర్‌లోని గిరిజన గురుకులంలో సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశంలో పాల్గొన్న ప్రధానాచార్యులు, అధ్యాపకులు తదితరులు

## గురుకులంలో ముగిసిన సమ్మర్ క్యాంప్

**నర్సాపూర్, మే 6.ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని గిరిజన గురుకుల పాఠశాల, ప్రతిబా కళాశాలలో గత 15 రోజులుగా నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శనివారంతో ఘనంగా ముగిసింది. ఈ మేరకు శనివారం గురకుల ప్రధానా చార్యులు బిక్షమయ్య అధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశాన్ని జ్యోతి వెలిగించి పారంబించారు.ఈ సందర్బంగా ప్రధాన చార్యులు బిక్షమయ్య ఈ సమ్మర్ క్యాంప్ జరిగిన తీరును విధ్యార్థులు వినియోగించుకున్న తీరును వివరంగా తెలియ జేశారు.ఈ 15 రోజుల సమ్మర్ క్యాంప్‌లో విధ్యార్థులు నేర్చుకున్న లైఫ్ స్కిల్స్, ఫన్ అండ్ సైన్స్ ఇన్నోవేషన్, యూసింగ్ ప్రొగ్రామ్స్ తదితర కార్యక్రమాలను విధ్యార్థులు వివరించారు. అంతేగాక పలువురు విధ్యార్థులు నృత్యాలు ప్రదర్శించగా పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సమ్మర్ క్యాంప్‌లో నేర్చుకున్న ఆంశాలను, ఉపయోగపడిన తీరును విధ్యార్థులు ప్రదర్శించారు .ఈ సమ్మర్ క్యాంప్ విజయవంతం కావడం పట్ల ఆర్‌సి మెదక్ సంపత్‌కుమార్ సంతృప్తి వ్యక్తం చేస్తు విధ్యార్థులను అబినందించారు. ఈకార్యక్రమంలో గురుకుల పాఠవాల,కళాశాలల ప్రదానా చార్యులు బిక్షమయ్యతో పాటు అసిస్టెంట్ క్యాంప్ కోఆర్డి నేటర్ చార్లెస్, సీనియర్ అధ్యాపకులు సిహెచ్ వెంకటయ్య,సుధీంద్ర,ఏ.లక్ష్మయ్య, కోచింగ్ కోఆర్డినేటర్స్ విధ్యార్థుల తల్లిదండ్రులు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఉంటాం

**ఏజెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబేర్‌పాషా**



రూ.50వేల నగదును అందజేస్తున్న జుబేర్‌పాషా

**ములుగు, మే 6 (ప్రభాతవార్త):**

ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ఏజెడ్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ జుబేర్‌పాషా పేర్కొన్నారు. శనివారం ములుగు మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామానికి చెందిన నిరుపేద ముస్లీం కుటుంబానికి చెందిన మోహిన్, హసీనాబేగం దంపతుల కూతురు అస్మాబేగం వివాహ ఖర్చుల నిమిత్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.50వేల నగదును అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా జుబేర్‌పాషా మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది నిరుపేదలకు అండగా నిలిచామని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్షీరసాగర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 11న సంగారెడ్డిలో నిరుద్యోగ మార్చ్

**పాపన్నపేట, మే 6, ప్రభాతవార్త:** ఈ నెల 11వ తారీఖున జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిరుద్యోగ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్‌చారి పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంతోష్‌చారి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర సారధి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ నేతృత్వంలో నిర్వహించే కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఆయా మండలాల్లోని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ గౌస్, ఓబిసి మోర్చా అధ్యక్షులు వడ్ల నగేష్, పాపన్నపేట టౌన్ ఇంచార్జి సుంకరి కిష్టయ్య, మండల కార్యదర్శులు కొత్త లింగాయపల్లి సాయిలు, అన్నారం రాజు, శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి బూత్ అధ్యక్షులు బైండ్ల దుర్గయ్య,మండల ఐటి సెల్ కన్వీనర్ నరసింహులు, మండల బిజెవైఎం నాయకులు దుర్గా ప్రసాద్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు రఘువీర్‌రెడ్డి

## నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయండి : బిజెపి

**హత్నూర మే 6,ప్రభాతవార్త:** ఈనెల 11న, సంగారెడ్డిలో చేపట్టే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని రాష్ట్ర బిజెపి నాయకులు రఘువీర్‌రెడ్డి కార్యకర్తలను కోరారు.శనివారం మత్నూర మండలం దౌల్తాబాద్ సమీపంలోని ఓఫంక్షన్‌హాల్‌లో మండలశాఖ అధ్యక్షులు నాగప్రభతగౌడ్ ఆద్యక్షతన జరిగిన మండల కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి మెదక్‌జిల్లా మార్చ్ సంగారెడ్డిలో జరుగుతుందని నిరుద్యోగులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈనిరుద్యోగమార్చ్ రాష్ట్రప్రభుత్వానికి కనువిప్పు కావాలని అన్నారు. టిఎస్‌పిఎస్ పేపర్‌లీకేజిల బాద్యత ప్రతభుత్వానిదేనని అన్నారు. సమావేశంలో బిజెపి నాయకులు శంకర్,నవిన్, నిఖిల్‌గౌడ్, కొలాని రవి,చంద్రాగౌడ్,సతీష్,మల్లారెడ్డి, వెంకట్,శ్రీకాంత్, కృష్ణ, ప్రవీణ్‌గౌడ్, బాలేష్‌యాదవ్,మణిగౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## ఆర్థిక మంత్రిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



మంత్రి హరీష్‌రావుకు శభాకాంక్షలు తెలుపుతున్న అజీజ్

**హత్నూర మే 6,ప్రభాతవార్త:** హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నియోజకవర్గం యువనాయకులు మెహ్మద్ అజీజ్ రాష్ట్ర ఆర్థికమంత్రి టి.హరీష్‌రావును నూతన సచివాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.నూతన సచివాలయంలో ప్రారంభం అనంతరం మొదటి సారిగా బాద్యతలు చేపట్టిన అనంతరం మంత్రిని కలిసినట్లు ఆయన తెలిపారు.మండలంలోని పార్టీ పరిస్థితుల గురించి మంత్రికి వివరించినట్లు ఆయన తెలిపారు.

## వరికొనుగోలు కేంద్రాలు ప్రారంభం



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చింతప్రభాకర్

**కొండాపూర్ మే 6,ప్రభాతవార్త:** కొండాపూర్ మండలం పరిధిలోని మల్కాపూర్,గొల్లపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను శనివారం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర చేనేత అబివృద్ది సంస్థ చైర్మేన్ చింతా ప్రభాకర్ ప్రారంభించారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆదైర్యపడోద్దని అన్నారు. తడిసిన వరిధాన్యంను ప్రభుత్వం కొను గోలు చేస్తోందని గుర్తు చేశారు. ఏగ్రేడు రకం ధర 2060,సాధారణ రకము కు ధర 2040 ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఏకష్టం రాకుండా సంక్షేమ పథకాలు చేపడుతున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రప్రభుత్వమేనని అన్నారు.కార్యక్రమంలో సొసైటి చైర్మేన్ శ్రీకాంత్‌రెడ్డి, పవన్, నాయకులు విట్టల్,వైస్ ఎంపిపి డప్పె లక్ష్మి, రాంచెంద్రయ్య, ఎంపి టిసిల ఫోరం అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ మమత విష్ణు వర్ద న్‌రెడ్డి సిఇఒ శేఖర్,నాయకులు శ్రీధర్‌రెడ్డి,ప్రేమానందం, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### పాలమాకులలో క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్సు పంపిణీ

**శంషాబాద్ మే6,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. పాల మాకుల గ్రామంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా శనివారం ఉదయం క్రీడాకారులకు ఆయన టీ షర్ట్సు అందజేశారు. కార్యక్రమంలో శంషాబాద్ మండలం కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

### నూతన ఇన్నోవా క్రిస్టా టాప్ లయోటా కిర్లోస్కర్ మోటార్

నేడు తమ నూతన ఇన్నోవా క్రిస్టారెండు గ్రేడ్స్ (జడ్ఎక్స్ మరియువీఎక్స్) ధరలను వెల్లడించింది. ఈవాహనం మెరుగైన ఫ్రంట్ ఫెసియా కలిగి ఉంటుంది. దీనిని కఠినమైన మరియు ధృడమైన ప్రదర్శన కోసం నిర్ధష్టమైన ప్రాధాన్య తలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. ఈ ఎక్స్‌షోరూంధరలు దేశవ్యాప్తంగా అన్ని గ్రేడ్‌లకు వర్తిస్తాయి. ప్రిమియంకల్చర్‌కు అదనపు ధరలు వర్తిస్థాయి.

## యువ సంఘర్షణ నిరుద్యోగ సభకు ప్రతి ఒక్కరూ తరలిరావాలి

**కడ్తాల్,మే 06 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బిచ్యానాయక్, నాయకు లు, విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 8వతేదీ సోమవారం తెలంగాణ నిరుద్యోగులకు అండగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన తల్లి సోని యమ్మ బిడ్డ, కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తెలం గాణ పర్యటనలో భాగంగా అధ్య క్షులు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే యువ సంఘర్షణ నిరుద్యోగ నిరసన బహిరంగ సభకు ప్రజలు నిరుద్యోగులు, కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో పోరాడి విద్యార్థుల ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ ఈరో జు దొరలపాలు కావడంతో రాష్ట్రం అవినీతి మయంలో కూరుకుపోతుందని అన్నా రు. గత తొమ్మిది సంవత్సరాల నుండి నిరుద్యోగులను మోసం చేస్తూ పబ్బం గడిపి న కెసిఆర్ ప్రభుత్వాన్ని విద్యార్థులు,నిరుద్యోగులందరూ త్వరలోనే చరమగీతం పాడి గద్దె దించబోతున్నారని అన్నారు. దాదాపు రెండు లక్షలకు పైఅ ఉద్యో గాలు ఖాళీగా ఉన్నాయని ఆరోజు కమిటి నివేదిక ద్వారా ప్రకటించిన కెసిఆర్ గద్దెనెక్కి ఈరోజు వరకు కూడా కనీసం 30 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నాడని అన్నారు. నిరుద్యోగ భృతి ప్రకటించి రెండోసారి గద్దెనెక్కి విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేశాడని అన్నారు. కడ్తాల్ మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## రైతు హితమే సిఎం కెసిఆర్ ధ్యేయం

**పిఎసిఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి**

**తొగుట, మే 6, ప్రభాతవార్త :** రైతు హితమే సిఎం కెసిఆర్ ధ్యేయమని పిఎసిఎస్ చైర్మన్ కె.హరికృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కాన్గల్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రైతులకు మద్దతు ధరను అందించడానికే ప్రభుత్వం గ్రామ గ్రామాన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లింస్తుందన్నారు. అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదని సిఎం కెసిఆర్ ఎకరాకు రూ.10 వేల అర్థిక సహాయం అందించి తీరుతారని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు జీడిపల్లి రాంరెడ్డి, ప్రేమలచంద్రారెడ్డి, మాదారం మల్లయ్య, చింతమడక శ్రీధర్, భూపాల్‌రెడ్డి, ముడికే కనకయ్య, బుచ్చిరెడ్డి, కంచర్ల వెంకటగౌడ్, దొమ్మట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తొగుట అభివృద్ధికి ఎంపి పెద్ద పీట



రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**తొగుట, మే 6, ప్రభాతవార్త :** మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి తొగుట మండల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యలు అన్నారు. మండల పరిధిలోని చందాపూర్‌లో జరగుతున్న అర్అండ్‌బి బిటి రోడ్డు పనులను వారు శనివారం పరిశీలించి మాట్లాడారు. చందాపూర్ అర్అండ్‌బి బిటి రోడ్డు నిర్మాణానికి ఎంపి రూ.3.4 కోట్లు మంజూరు చేయించడంతో పనులు వేగంగా నాణ్యతగా జరుగుతున్నాయన్నారు. త్వరలోనే గ్రామస్తుల, ప్రయాణీకుల ఇబ్బందులు తీరనున్నాయన్నారు. మెట్టు, వెంకట్రావుపేట రోడ్డు రూ. 4 కోట్లతో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. తొగుట మండల పరిధిలోని అన్ని బిటి రోడ్లను పునరుద్దరించడానికి రూ.10 కోట్లు మంజూరు వచ్చాయన్నారు. ఉప ఎన్నికలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు చెప్పిన జూటా మాటలు ఈ సారి నమ్మొద్దన్నారు. రఘునందన్‌రావు దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిచి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిలో ఎమ్మెల్యే భాగస్వామ్యం అసలే లేదన్నారు. ఎంపి చొరవతోనే రోడ్డు, ఇతర అభి.వృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మల్లేశం, సుభాష్‌గౌడ్, బైరారెడ్డి, భూమయ్య, రమేష్‌గౌడ్, కిషన్, బాలు, ఇంద్రయ్య, స్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత



బాధిత కుటుంబానికి బియ్యం అందజేస్తున్న యాదగిరి

**నంగునూర్, మే 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండంరాజ్‌పల్లిలో అప్పుల బాధతో పురుగుల మందు తాగి అత్మహత్య చేసుకున్న బాల కొమురయ్య కుటుంబీకులను టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి శనివారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి అదుకోవాలన్నారు. అనంతరం ఖాతా గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడి మృతి చెందిన మంకి జయవ్వ కుటుంబీకులను పరామర్శించి బియ్యం అందజేశారు. అయన వెంట అనరాజు నాగరాజు, దాసరి కిషన్, రాగుల కృష్ణ, జంగిటి శ్రీనివాస్, గోనెపల్లి శివగౌడ్, పుల్లూరు సురేష్, హరిబాబు, శ్రీకాంత్, దేవేందర్, రాంబాబు, రాజు, నవీన్, బండారి రాజు, ప్రశాంత్‌లు ఉన్నారు.

## చెట్టను నరికేసిన వ్యక్తికి జరిమానా



చెట్లను నరికివేసిన వ్యక్తికి జరిమానా రసీదును ఇస్తున్న దృశ్యం

**రాయపోల్,మే6 ప్రభాతవార్త :** హరితహారంలో నాటిన చెట్లను నరికేస్తే కఠిన చర్యలు తప్పవని గ్రామ పంచాయితీ కార్యదర్శి పరమేష్ అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి నుండి రాయపోల్ కు వేల్లే రహదారి పక్కన హరితహారంలో నాటిన చెట్లను నరికివేసిన గ్రామానికి చెందిన మన్నె రాంచంద్రంకు 2 వేల రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. హరితహారంలో నాటిన చెట్లను నరికివేసిన, తగలబెట్టిన జరిమానా విధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టేంట్ నామనాని రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**బెజ్జంకి, మే 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్తుల అధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి జాతర మహోత్సంలో శనివారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పొలవేని రాములు అధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే పిఎసిఎస్ చైర్మన్ శరత్‌రావు పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బోయినపల్లి నర్సింగరావు, ఉప సర్పంచ్ ఎంబరి మమత, ఎంపిటిసి నల్లగొండ లక్ష్మీ, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, నాయకులు లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్‌రావు, గోపాల కిషన్‌రావు, శ్రీనివాస్, మోహన్, బాబు, దేవయ్య, నర్సయ్య పాల్గొన్నారు.



ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న మండల సర్పంచ్‌లు

## ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలి

**సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వెంకటనర్సింహారెడ్డి**

**రాయపోల్,మే6 ప్రభాతవార్త :** అప్పులు చేసి గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తే ప్రభుత్వం బిల్లులు చెల్లించడంలో పూర్తిగా అలసత్వం వహిస్తుందని, పెండింగ్ బిల్లులనువెంటనే చెల్లించాలని లేకుంటే మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని రాయపోల్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, అంకిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వెంకట నర్సింహారెడ్డి అన్నారు.శనివారం రాయపోల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మునయ్యకు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో అధికారులు తమపై ఒత్తిడి తెచ్చి అభివృద్ధి పనులు చేయించారని, పనులు పూర్తి అయ్యి నెలలు గడుస్తున్న బిల్లులు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. సర్పంచులుగా ఎన్నికైన తరువాత రెండు సంవత్సరాలు కరోనా వచ్చిందని, అలాగే సంవత్సరం పాటు చెక్ పవర్ లేకపోయిన అప్పులు తెచ్చి మరీ గ్రామాలలో అభివృద్ధి పనులు చేసామన్నారు.సర్పంచ్‌లను ప్రభుత్వ అధికారులు కానీ, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో ఏ ఒక్క సర్పంచ్ చనిపోయిన వారి కుటుంబాలకు పరామర్శించిన దాఖలాలు లేవన్నారు.గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయాలని ప్రజలు మమల్ని గెలిపిస్తే తాము మాత్రం అప్పుల పాలు అయ్యామని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులను చెల్లించి సర్పంచ్‌లను ఆదుకోవాలని, లేనిపక్షంలో మండల సర్పంచులం అందరం రాజీనామా చేస్తామని హెచ్చరించారు.

## రైతులకు బ్యాంకు సేవలపై అవగాహన : డీసీసీబీ మేనేజర్



రైతులకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పిస్తున్న డీసీసీబీ మేనేజర్ కిషన్

**పెద్దశంకరంపేట, మే6 ప్రభాతవార్త:** పెద్దశంకరంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో రైతులకు శనివారం డీసీసీబీ బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవల గురించి, ఇన్సూరెన్స్ గురించి బ్యాంకు మేనేజర్ కిషన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీసీబీ బ్యాంకు ద్వారా రైతులకు ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కల్పించారు. డీసీసీబీ బ్యాంకులో గోల్డ్ లోన్‌లు, గృహ నిర్మాణ లోన్‌లు, మహిళా సంఘాలకు లోన్‌లు, ఇతర రుణాలు అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ బ్యాంకు ద్వారా అందించే ఆయా రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పీఏసీఎస్ సీఈవో రవీందర్, సర్పంచి అనంతరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, మే 6 (ప్రభాతవార్త):** రైతులు పండించిన వరిధాన్యం పంటను చివరి గింజ వరకు తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని ధర్మారం, పీర్లపల్లి, జగదేవ్‌పూర్, దౌలాపూర్, మాందాపూర్, వట్టిపల్లి, చాట్లపల్లి, తీగుల్‌నర్సాపూర్ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలా అండగా ఉంటూ భరోసా ఇస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించారని అన్నారు. వరి పంట క్వింటాల్‌కు రూ.2,060 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. యాసంగిలో పండించిన వరి పంట ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వర్షాలతో తీవ్ర నష్టం జరిగిందని, అలాంటి రైతులను బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, కొండపోచమ్మ ఆలయ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, ఏఓ వసంతరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం



జలహనుమాన్ ఆలయంలోశ్రీజలాంజనేయస్వామి పూజల్లో పాల్గొన్న భక్తులు

**నర్సాపూర్,మే 6, ప్రభాతవార్త:** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి,హనుమానన దీక్షా గురుస్వామి పత్రాల యాదాగౌడ్ స్వామి తో పాటు హనుమాన్ దీక్షా స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజంలో గొప్ప వ్యక్తి సంఘ సేవకులు గంగాధర్ : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**శివ్వంపేట, మే6 ప్రభాతవార్త:** నేటి సమాజంలో సామాజిక, ఆర్థిక ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందుతున్న ప్రముఖ సంఘ సేవకులు, బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి గంగాధర్‌ను నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అభినందించారు. శుక్రవారం బండారి సంతోష గంగాధర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న బండారి గంగాధర్‌కు అధిష్టానం వద్ద కూడా గుర్తింపు ఉందన్నారు. తన సంపాదనలో భాగంగా నేటి వరకు నిరుపేద ఆడపడుచుల పెళ్లిళ్లకు గాను 824 మందికి పుస్తె మెట్టెలు బహుకరించడం గొప్ప విషయమన్నారు. గంగాధర్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తన సహకారం తప్పకుండా ఉంటుందని మదన్‌రెడ్డి అన్నారు. ఇటువంటి సేవల వల్ల గంగాధర్‌కు అన్ని విధాలుగా మునుముందు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, స్వరూప నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచులు బాబురావు, బాలమణి నరేందర్, బోళ్ల భారతి భిక్షపతి, రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు భూమన్న యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యం, నర్సాపూర్ కౌన్సిలర్ అశోక్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు జి. శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, కృష్ణారావు, నాగేశ్వర్‌రావు, జగన్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, రవినాయక్, ముక్తాబాయి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

**చిన్నశంకరంపేట,మే6, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-1998 సంవత్సరం పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం శివ్వంపేట మండల పరిధిలోని కొంతాన్ పల్లి గ్రామ శివారులోని వనం రిసార్ట్స్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు చిన్ననాటి గుర్తులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, కొల్కూరి వెంకట్ రాంరెడ్డి, దుర్గపతి, వెంకటి,పట్లోరి సంతోష్, వెల్ది రాంకుమార్, నాగరాజు శర్మ, నాగభూషణం, బిక్షపతి, సిద్దిరాములు,కిరణ్, గణేష్, సుధాకర్, తోట రమేష్, గిరి, సంగమేశ్వర్, చంద్రం,దేవయ్య, రాజేశ్వరి, గీతాపరేఖ్, ఇంద్రజ్యోతి, స్రవంతి, గీత, పల్లవి, భాగ్య, స్వరూప, కవిత, దుర్గామాదవి, శ్రీలతలు ఉన్నారు.

## మండల విద్యాశాఖ అధికారి ఉన్నారా...?

**వారం రోజులుగా కార్యాలయానికి తాళం**



ఎంఈవో కార్యాలయం ముందు మాట్లాడుతున్న రంజిత్‌రెడ్డి

**చేర్యాల,మే 6, ప్రభాతవార్త :** స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం గత వారం రోజులుగా తాళం వేసే ఉంటుందని అసలు ఇక్కడ మండల విద్యాధికారి ఉన్నారానని ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకుడు రంజిత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై వినతి పత్రం అందించాలని వారం రోజులుగా ఎంఈఓ కార్యాలయం చుట్టూ తిరిగిన ఆఫీసులో కనీసం అటెండర్ కూడా లేదని ఎప్పుడు చూసిన తాళం వేసే ఉంటుందన్నారు. ఎలాగైన వేసవి సేలవుల్లో పాఠశాలలు మూసివేసి ఉన్నాయని సమస్యలు లేవని అధికారులు ఉండకపోవడం సమంజసం కాదని, సిబ్బందైన అందుబాటులో ఉంటే సమస్యలపై వినతి పత్రం అందిస్తే పై అధికారుల దృష్టికి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఎప్పుడు చూసిన తాళం వేసి దర్జాగా ఉండటం సరైంది కాదటని, జిల్లా అధికారులు స్పందించి మండల విద్యాధికారి, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని లేని యెడల జిల్లా విద్యాఖాఖ కార్యాలయం ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలలో ఘనంగా మేడే వారోత్సవాలు

**చేర్యాల,మే 6, ప్రభాతవార్త :** ఎనిమిది గంటల పని దినాన్ని పోరాడి సాధించుకున్న మేడే అమర వీరుల స్ఫూర్తితో నేడు కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాపై పోరాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకటమావో పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అంగడి బజారులో జరుగుతున్న మేడే వారోత్సవాల శిభిరంలో మేడే ప్రతీకకు కొంగరి వెంకట్ మావో, వ్యవసాయ కార్మిక సంఘం చేర్యాల టౌన్ కార్యదర్శి బోయిని మల్లేశంలు పూల మాలలు వేసి జోహార్లు అర్పించి, పులిహోర పంపిణి చేశారు. ఈ కార్య క్రమంలో ప్రజా సంఘాల నాయకులు బండకింది అరుణ్ కుమార్, రాళ్ళబండి నాగరాజు, పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, ముస్త్యాల ప్రభాకర్, రాళ్లబండి భాస్కర్, మేడి పల్లి చందు, స్వర్గం శ్రీకాంత్, రేపాక కుమార్, రవీందర్, ఆముదాల రంజిత్‌రెడ్డి, రాములు, చంద్రం, చిన్న మల్లారెడ్డి, శోభ, ఎర్రబోసు అశోక్, శ్రీరాములు, నక్క బాలరాజు, విష్ణు, దోనికల కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.



పులిహోర పంపిణీ చేస్తున్న నాయకులు

## ఎస్సీ వర్గీకరణకు వెంటనే చట్ట బద్దత కల్పించాలి

**సిద్దిపేట రూరల్, మే 6, ప్రభాతవార్త :** బిజెపి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్దత కల్పిస్తామని హామీ ఇచ్చి 9 యేండ్లు గడిచిపోతున్న అతి లేదు గతి లేదని..రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి తగిన గుణపాఠం చెబుతారని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ సిద్దిపేట నియోజకవర్గ కో-అర్డినేటర్ కొలిమి మల్లేశం అన్నారు. శనివారం అయన మాట్లాడుతూ బిఎస్పీ అధినేత్రి మాయవతి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయలన్నారు. మాదిగల అవేదనను బిఎస్పీ పట్టించుకోవడం లేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో చొరవ చూపినట్లే వర్గీకరణలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. వర్గీకరణకు చట్ట బద్దత కల్పించడంలో మాట తప్పిన బిజెపి పతనం తప్పదన్నారు.

## అంజనేయ స్వామి మాలదారులకు భిక్ష కార్యక్రమం



భిక్ష చేస్తున్న అంజనేయ స్వాములు

**సిద్దిపేట రూరల్, మే 6, ప్రభాతవార్త:** కెఅర్అర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు నేతృత్వంలో జిల్లా కేంద్రంలో అంజనేయస్వామి మాలదారులకు భిక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన నిర్వహించిన అనంతరం అంజనేయస్వాయ స్వామి మాలదారులకు భిక్షను వడ్డించారు. శ్రీరామ జయరామ జయజయ రామ అంటూ భక్తులు స్వామి వారిని అరాధించారు. కార్యక్రమంలో అంజనేయ మాలదారులు అశోక్, రమేష్, నరేష్, కొండరాజ్‌కుమార్, సురేందర్‌గౌడ్, మహాకాళి రవి, వేణు, చిన్న, భాస్కర్, వెంకట్, గిరి, మహేందర్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం



పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం మహోత్సవానికి వస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**తొగుట, మే 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాన్గల్ గ్రామంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు శనివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భగంగా కళ్యాణ మహోత్సవం సందర్భంగా అమ్మవారికి రూ.20 వేలు కట్నంగా ముదిరాజ్ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం సాయికృప మృతి చెందిన విషయం తెలుసుకున్న అయన బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ఇటీవల మరణించిన బిఅర్ఎస్ నాయకులు మరుపల్లి శ్రీనివాస్‌గౌడ్ కుటుంబీకులను పరామర్శించి రూ. 5వేల అర్థిక సహాయం అందించారు. అయన వెంట పార్టీ నాయకులు చిక్కుడు చంద్రం, ఐలిగొండ చంద్రశేఖర్‌గౌడ్, సర్పంచ్ ప్రేమలచంద్రారెడ్డి, విభీషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అమ్మవారి వార్షికోత్సంలో ప్రత్యేక పూజలు**

కాగా అలాగే దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పెద్దమ్మ తల్లి అలయ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలు పాడి పంటలు, అయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలన్నారు.అయన వెంట ఎంపిపి గాందారి లతానరేందర్‌రెడ్డి, అక్కం స్వామి, యెన్నం భూపాల్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, ఉప్పలయ్య, కొండల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, స్వామి యాదవ్, పిట్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మెదక్ అర్బన్, మే6 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు, మెయింటెనెన్స్, ట్రీ కటింగ్ తదతర కారణాల వల్ల మెదక్ పట్టణంతో పాటు మెదర్, హవేళిఘనపూర్, చిన్నశంకరంపేట మండలాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంని మెదక్ ట్రాన్స్‌కో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మోహన్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంనరతం 5 గంటల వరకు మెదక్ పట్టణంతో పాటు మెదక్, హవేళిఘనపూర్, చిన్నశంకరంపేట మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఈ విషయంలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## 10న శ్రీనివాసుని కళ్యాణోత్సవం

**కొల్చారం, మే6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపేటలోని వెంకటాద్రిపై వెలసిన భూదేవి, శ్రీదేవి సమేత శ్రీనివాసుని ఆలయ ద్వితీయ వార్షికోత్స వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 10వ తేదీన బుధవారం ఉదయం పంచామృత అభిషేకం, పుణ్యాహవచనం, విశ్వక్సేన ఆరాధన, హోమం, మూల మంత్ర హవనం, స్వామి వారి కళ్యాణం నిర్వహించనున్నట్లు వివరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం స్వామి వారి పల్లకి సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## కామాఖ్యదేవి దర్శనానికి వెళ్ళిన ఎమ్మెల్యే దంపతులు

**నర్సాపూర్, మే 6, ప్రభాతవార్త:** నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి దంపతులు అస్సాం రాష్ట్రంలోని గుహటి కామాఖ్యదేవి ఆలయ దర్శనానికి శనివారం బయిలు దేరి వెళ్ళారు. అస్సాంలోని గుహటి ఆలయంలో వెలిసిన కామాఖ్య దేవి ఎంతో పవిత్రమైన దేవాలయంగా పేరు ఉన్నందున ఆ ఆలయంలోని కామాఖ్య దేవి అమ్మవారిని దర్శించుకోవడానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దంపతులు వెళ్ళడం జరిగింది.ఈ మేరకు గుహటి ఆలయంలోని కామాఖ్య దేవి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకునేందుకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దంపతులు వెళ్ళడం జరిగింది.

**అస్ అకాడమీలో చేరిన ప్రముఖ యూపీఎస్సీ విద్యావేత్త**

దేశంలోని అత్యుత్తమ విద్యావేత్తలతో ఆన్‌లైన్‌లో అందిస్తుంది అస్ అకాడమీ. అయితే ప్రముఖ యూపీఎస్సీ విద్యావేత్త అవధ్ ఓఝూ అన్ అకాడమిలో చేరారు. అవధ్ ఓఝూ అకాడమీ సెంటర్‌లో చరిత్రను బోధిస్తారు. అంతేకా కుండా అస్ అకాడమీ ప్లాట్‌ఫారమ్‌లో యూపీఎస్సీ అభ్యాసకులకు మార్గదర్శకత్వం చేస్తా రు. ఈ సదర్భంగా అస్ అకాడమీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వివేక్ సిన్హా మాట్లాడుతూ నిష్ణాతులైన అధ్యాపకులతో కలిసి పనిచేయడం తమకు చాలాగర్వంగా ఉందన్నారు.

## విఓఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాపు మల్‌శెట్టి**

**నారాయణఖేడ్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** ఖేడ్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె శిబిరానికి సంగారెడ్డి జిల్లా వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాపుమల్‌శెట్టి సందర్శించి విఓఎల సమ్మెకు తమ మద్దతు పలికారు. శనివారం ఈ సందర్భంగా బాపు మల్‌శెట్టి మాట్లాడుతూ తెరాస ప్రభుత్వంలో ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందని అన్నారు. గతంలో ఎన్నికల ముందు మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలయ్యే విధంగా ప్రభుత్వం ప్రకటించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శులకు వెంటనే రెగ్యులర్ చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకారం పరీక్ష రాసి ఉద్యోగాలు సాధించిన వారికి ప్రభుత్వం అన్యాయానికి గురి చేస్తుందన్నారు. పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## పేదల పెళ్లికి ఆర్థిక సహాయం



పేదల పెళ్లికి ఆర్థిక సహాయం అందచేస్తున్న దృశ్యం

**సదాశివపేట, మే 6, ప్రభాతవార్త:** మండలంలోని ఇశ్రితాబాద్ (రెండ్లపల్లి) గ్రామానికి చెందిన ఆడపిల్ల వివాహానికి పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులి మామిడి రాజు శనివారం ఆర్థిక సహాయం అందచేశారు. తండ్రిని కోల్పోయిన పేద అమ్మాయి వివాహానికి రాజు 10వేల రూపాయలను అందించి ఆదుకున్నారు. పేదలను ఆదుకోవడంలో ఉన్న సంతృప్తి, ఆనందం అంతా ఇంత కాదన్నారు. తాము సంపాదించే ఆదాయంలో కొంత పేదల అవసరాలకు అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు.

## 41వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ దీక్షలు

**రామాయంపేట, మే 6, ప్రభాతవార్త :** రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 41వ రోజుకు చేరుకున్నాయి. కాగా మూడు రోజుల పాటు స్థానిక ముదిరాజ్ సంఘం మూడు బెద నాయకులు, సభ్యులు పూర్తి మద్దతు తెలియజేసి రిలే దీక్షలో కూర్చున్నారు. ఈసందర్భంగా అఖిలపక్షం నేతలు, ముదిరాజ్ సంఘం పెద్దలు మాట్లాడుతూ రామాయంపేట ప్రజల, వ్యాపారస్థుల డిమాండ్ అయిన రెవెన్యూ డివిజన్‌ను వెంటనే ఏర్పాటు చేసి, రామాయంపేట ప్రజల కష్టాలు తీర్చాలని అన్నారు. అలాగే రామాయంపేట మున్సిపాలిటీ పాలకవర్గం రెవెన్యూ డివిజన్ కొరకు చేస్తున్న రిలే నిరాహార దీక్షలపై, జేఏసీ నాయలకులపై వ్యంగంగా మాట్లాడుతున్నారని, ఈ 10 మంది కూర్చుంటే డివిజన్ వస్తదా అని వ్యంగంగా మాట్లాడడం సబబు కాదన్నారు. అలా వెక్కిరింపులతో మాట్లాడుతున్న వారికి స్థానిక ప్రజలే సమయం వచ్చినప్పుడు సరైన బుద్ది చెబుతారన్నారు. రామాయంపేటకు పూర్వ వైభవం రావాలంటే తెలంగాణ ప్రభుత్వం వెంటనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులతో పాటు ముదిరాజ్ సంఘం పెద్దలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కొండపాక, మే 6, ప్రభాతవార్త :**

రైతు సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యమని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిలు అన్నారు. కుకునూర్‌పల్లి, వెలికట్ట, మంగోల్, లకుండారం, తిమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో వారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. గత పాలకులు రైతులను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్, రైతు బీమా, రైతు బంధు లాంటి పథకాలు అందించడం జరుగుతుందన్నారు. పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందన్నారు. దేశంలో రైతుల సంక్షేమానికి బిఆర్ఎస్ ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ర్యాగల సుగణ, దేవి రవీందర్, నూనె కుమార్, దుర్గయ్య, ఎల్లం, అమరేందర్, జయంతి, కిరణ్‌కుమార్, కనకవ్వ, రవీందర్, రమేష్, సాయిబాబా, భూములుగౌడ్, నరసింహచారి, సురేందర్, భాస్కర్, కనకయ్య, శంకర్, రవీందర్, కనకసేన, నర్సింలుగౌడ్, శ్రీనివాస్, బాలబ్రహ్మం, స్కైలాబ్, ఐలయ్య, సంపత్, రాములు, కరుణాకర్, శ్రీనివాస్‌రెడ్డి, కర్ణకర్, రైతులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న బిఆర్ఎస్ సర్కారు



వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కోహెడ, మే 6, ప్రభాతవార్త :**

ఏ గ్రేడ్ వరి ధాన్యాన్ని బి గ్రేడ్ కింద కొనుగోలు చేయడం రైతులను మోసం చేయడమేనని కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు భీంరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం అయన మండల పరిధిలోని గొట్లమిట్ల గ్రామంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని బి గ్రేడ్ కింద కాకుండా ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర అందించాలన్నారు. తాలు పేరిట రైతులను మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. సిఎం కెసిఆర్ రైతు వ్యతిరేకిగా పని చేస్తున్నారని తెలిపారు. తడిసిన రంగు మారిన ధాన్యాని ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేయాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అందోళనలు చేస్తామన్నారు. అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే అర్థిక సహాయం అందించి అదుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు సుధాకర్, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్,బుచ్చయ్య. మల్లయ్య, సదానందం, కొమురయ్య, రజని, నర్సయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

**జెఈఈ మెయిన్స్‌లో ఆకాష్‌బైజూస్ విద్యార్థి**

నిజామాబాద్‌లోని ఆకాష్ బైజూస్ విద్యార్థి సిద్దార్థ ఇటీవల జరిగిన జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్‌లో 99.77 పర్సంటైల్ సాధించి ఇనిస్టిట్యూట్‌కు గర్వకారణంగా నిలిచాడు.ఈ సందర్భంగా అకాష్ బైజూస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అభిషేక్ మహేశ్వరి అసాధారణ ప్రతి భ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

## పేదల ఆరోగ్యానికి అండగా ప్రభుత్వం : కార్పోరేటర్



సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేస్తున్న కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, మే 6, ప్రభాతవార్త:** పేదల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తోందని భారతీ నగర్ డివిజన్ కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని మూగ్గురు అనారోగ్యానికి గురికాగా మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి డబ్బులను కార్పోటర్ మంజూరు చేయించి బాధితులకు అందచేశారు. డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీకి చెందిన ఇషత్ బేగంకు 22వేలు, సంగమేశ్వర్‌కు 20వేలు, రాజుకు 17వేలరూపాయల చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి చేయుత అందచేస్తోందని, గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేయడం ఇందుకు ఉదహరించారు. హైద్రాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సహకారంతో ముగ్గురు బాధ్యులకు ఎల్ఓసిలు మంజూరయినట్లు పేర్కొన్నారు.

**వార్డు వ్యవస్థతో సమస్యలు పరిష్కారం**

జిహెచ్ఎంసి పరిధిలోని 150 వార్డులలో వార్డు కార్యాలయాలు ఏర్పాటు చేయలని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సూచించారని, అందులో భాగంగా భారతీ నగర్ డివిజన్‌లో నిర్మిస్తున్న కార్యాలయాన్ని సందర్శించినట్లు సింధూ ఆదర్శ్‌రెడ్డి పేర్కొన్నారు. వార్డు కార్యాలయాల్లో 10 మంది అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటారన్నారు. వార్డు పరిపాలన వ్యవస్థకు అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ స్థాయి అధికారి ఇంచార్జిగా వ్యవహరిస్తారన్నారు. వార్డు వ్యవస్థ ఏర్పాటుతో ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి సర్కిల్, జోనల్ కార్యాలయాలకు వెళ్లాల్సిన పని ఉండదని వార్డు కార్యాలయాల్లోనే ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని గుర్తు చేశారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, సలావుద్దీన్, సుధాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజి పనులకు నిధులు మంజూరు

**-పనులను ప్రారంభించిన కార్పోరేటర్ పుష్ప నగేశ్**



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పోరేటర్ పుష్ప నగేశ్

**రామచంద్రాపురం, మే 6, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లోని సమస్యలను పరిష్కరిస్తున్నట్లు రామచంద్రాపురం డివిజన్ కార్పోరేటర్ బూరుగడ్డ పుష్ప నగేశ్ అన్నారు. శనివారం మల్లికార్జున నగర్ రుఓడ్డు నంబర్ 1లో డ్రైనేజి సమస్య పరిష్కారానికి అండర్ డ్రైనేజి నిర్మాణానికి జలమండలి కమీషనర్ జనరల్ మేనేజర్ 50లక్షల రూపాయలను మంజూరు చేశారని, మంజూరైన నిధులతో శనివారం పనులకు శ్రీకారం చుట్టామన్నారు. డివిజన్‌లోని అన్ని సమస్యలను విడత వారిగా పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విఠల్, సత్యనారాయణ, బాల్‌రెడ్డి, సిఎం మల్లేష్, రాగం యాదయ్య, అరుణ్ సింగ్, బలరాం, బసవరాజు, శ్రీనివాస్, రాజేంద్ర సింగ్, కాశీనాథం, వెంకట్‌రెడ్డి, ధర్మారావు, తారాసింగ్, వెంకటేశ్వర్లు, మురలి, సత్యనారాయణ రాజు, సురేష్ మూర్తి, కోటేశ్వర్ రావు, చాకలి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆఫ్ రామాయంపేట నూతన కార్యవర్గం ఎన్నిక

**రామాయంపేట, మే 6, ప్రభాతవార్త :** లయన్స్‌క్లబ్ ఆఫ్ రామాయంపేట 320 డి 2023-24 సంవత్సరానికి గాను టీడీజీ టి.వి.పి చారి అధ్యక్షతన స్థానిక మెహెర్‌సాయి ఫంక్షన్‌హాల్‌లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా దేమె యాదగిరి, కార్యదర్శిగా వంగరి కైలాసం, కోశాధికారిగా లక్ష్మణ్‌యాదవ్, విపి శేషాచారి, బిపిరెండు దారం రమేష్, పీఆర్‌వోగా దోమకొండ చిన్న శ్రీనివాస్, డీసీగా ఏలేటి రాజశేఖర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**బెజ్జంకి, మే 6, ప్రభాతవార్త :** తమ ఉద్యోగాలను క్రమబద్దీకరణ చేయాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు శనివారం మండల బిఎస్పీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కొంపెల్లి పర్శరాములు, మాతంగి తిరుపతి, లింగాల శ్రీనివాస్,కాంపెల్లి నరేష్, ఉప్పులేటి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ రాష్ట్ర సర్కారు ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులను క్రమబద్దీకరణ చేసి రూ.30 వేల వేతనం చెల్లించాలన్నారు. కార్మికులకు హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు అండగా ఉంటామన్నారు.

## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**లేదంటే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తాం : మండల సర్పంచ్‌లు**



ఎంపిడిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న సర్పంచ్‌లు

**కొమురవెల్లి, మే 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అయా గ్రామాల్లో సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనులకు గత 10 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఫ్రీజింగ్ ఎత్తివేయాలని మండల సర్పంచ్‌లు శనివారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ అనురాధకు వినతి పత్రం అందజేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు. చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లింకపోవడం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చెరుకు రమణారెడ్డి, స్వామిగౌడ్, రవి, సబితా భాస్కర్, లతా, వైశాలి, నిర్మల, పర్శరాములు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నీట్ పరీక్షకు హాజరుకానున్న 2811 మంది విద్యార్థులు

**సంగారెడ్డి మున్సిపాలిటి మే 6,ప్రభాతవార్త:** ఈనెల 7న, జరిగే నీట్ పరీక్షల నిర్వాహణకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కో ఆర్డినేటర్ జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జరిగే నీట్ పరీక్షలకు సంగారెడ్డిలో 8సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని,2811 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని అన్నారు. ఏస్వీ జూనియర్ కళాశాల, కరుణస్కూల్, సెయింట్ అంథోని జూనియర్ కళాశాల,సెయింట్ అంథోని పాఠశాల, సెయింట అంథోని డీగ్రీ కళాశాల, పయినీర్ పాఠశాల,రిషి పాఠశాల,సెయింట్ పీటర్స్ హైస్కూల్‌లలో సెంటర్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.




పరీక్ష ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నందారెడ్డి తదితరులు

## టీఎస్‌పిఎస్‌సీ పేపర్ లీకేజీ ఘటనపై...

## మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలి

**బిజెపి అధికార ప్రతినిధి నందారెడ్డి డిమాండ్**

**రామాయంపేట, మే 6, ప్రభాతవార్త :** టీఎస్‌పిఎస్‌సీ పేపర్ లీకేజీ ఘటనపై మంత్రి కేటీఆర్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని బిజెపి అధికార ప్రతినిధి నందారెడ్డి అన్నారు. శనివారం నాడు ఆయన రామాయంపేటలో మాట్లాడుతూ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ దృష్యా తెలంగాణ రాష్ట్రంలో 33 లక్షల మంది నిరుద్యోగులు ఇబ్బంది పడిన కారణం చేత డిగ్రీలు, పీజీలు చేసి పట్టాలు చేత పట్టుకొని ఎలాగైనా ఉద్యోగం సాధించి కష్టపడి చదివించిన తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూడాలని భివించిన విద్యార్థుల నెత్తిన లీకేజీ పిడుగు వేసిన తెరాస ప్రభుత్వం ఇట్టి ఘటనకి నైతిక బాధ్యత వహిస్తూ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేడం జరుగుతుందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిరుద్యోగ మార్చి కార్యక్రమాన్ని ఈనెల 11వ తేదిన మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రతి గ్రామంలో నిరుద్యోగులకు అండగా నిలవాల్సిన బాధ్యత బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ తీసుకుంటుందన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను గుర్తించి భర్తీ చేస్తుందని నిరుద్యోగులకు హామీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కొడపర్తి నరేందర్‌చారి, మండల ప్రధాన కార్యదర్శి నవీన్‌గౌడ్, ఓబిసి పట్టణ అధ్యక్షుడు కటికె కార్తిక్, పట్టణ ఉపాధ్యక్షుడు సతీష్‌రావు, వెల్మల రమేష్, శ్రీనివాస్, బాసం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి

**సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మల్లేషం**



మేడే వారోత్సవాల ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న మల్లేషం

**నర్సాపూర్, మే 6.ప్రభాతవార్త:** కేంద్రంలో నరేంద్ర మోడి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికులకు నష్టం కల్గించే విదానాలను తీసుకువచ్చి కార్మికుల నడ్డివిస్తుందని సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మల్లేషం అన్నారు. శనివారం మే డే వారోత్సవాల్లో బాగంగా సిఐటియు కార్యాలయం వద్ద ముగింపు సమావేశాన్ని సిఐటియు కడారి నాగరాజు అధ్యక్షతనలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మల్లేషం మాట్లాడుతూ మేడె అంటే పనిగంటలు, వెట్టిచాకిరి కి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్పవిప్లవ పోరాటమని గుర్తు చేశారు.కార్మిక పోరాటాలు నిర్వహించి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను పెట్టుబడి దారులకు అనుకూలంగా మలుస్తున్నారని అన్నారు, అనేక ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు శక్తులకు అప్పగిస్తూ చీకటి దారుల్లో వారితో దోస్తీ చేస్తుందన్నారు.మే డె ను స్పూర్తిగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విదానాలకు, నూతనంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు పోరాటాలకు సిద్దం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేడె ఉత్సవ కమిటీ సభ్యులు కడారి నాగరాజు, శేఖర్, విష్ణువర్దన్, రమేశ్, బాలు, నందం, మహేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పని చేసే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

**మంత్రి హరీశ్‌రావు**



లబ్ధిదారులకు పట్టాలు అందిస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేసే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అశీర్వదించాలని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట మండలాలకు చెందిన 26 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులతో పాటు వెంకటాపూర్, ఇబ్రహీంపూర్, గుర్రాలగొంది గ్రామాలకు చెందిన వారికి భూ సంబంధిత పీఓటీ కేసులు పరిష్కరించిన ధృవీకరణ పత్రాలను మంత్రి చేతుల మీదుగా జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యేండ్ల తరబడి అఫీసుల చుట్టూ తిరిగినా జరగని పనిని పూర్తి చేసి ఇంటికి పిలిచి చేతికి పట్టాలు అందజేస్తున్నామన్నారు. ఇక నుంచి మీ భూమిపై హక్కుదారులుగా మారారని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్, అసరా ఫించన్లు, మిషన్ భగీరథ తదితర ఎన్నో సంక్షేమ పథకాలు అందించి పేద ప్రజానీకానికి సిఎం కెసిఆర్ అండగా నిలిచారని తెలిపారు. గుర్రాలగొంది గ్రామానికి చెందిన రాములు విద్యుత్ షాక్‌తో మృతి చెందగా బాధిత కుటుంబీకులకు రూ. 5 లక్షల ఎక్సిగ్రేసియా బాండ్ అందజేశారు. బుస్సాపూర్ గౌడ సంఘం, వెంకటాపూర్ హమాలి సంఘాలకు కేటాంచిన స్థల కుల సంఘ ధృవీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, అర్డీఓ అనంతరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్‌రావు, అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సరూర్‌నగర్ యువ సంఘర్షణ సభను విజయవంతం చేద్దాం

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు**

**సిద్దిపేట రూరల్, మే 6, ప్రభాతవార్త:**

గత 9 యేండ్ల పాలనలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తున్నాయని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఈనెల 8న హైదారాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహించనున్న యువ సంఘర్షణ సభకు సంబంధించిన పోస్టర్‌ను కాంగ్రెస్ నాయకులతో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యాయని తెలిపారు. ఎన్నికల ముందు బిజెపి, బిఆర్ఎస్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇస్తూ అధికారంలోకి రాగానే మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సభకు ఎఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ హాజరవుతారని తెలిపారు. నిరుద్యోగుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనసిరస్తున్న విధానాలను ఎండగట్టడానికే యువ సంఘర్షణ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. సభకు కాంగ్రెస్ శ్రేణులు, నిరుద్యోగులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. పార్టీ నాయకులు తప్పెట శంకర్, మిట్టపల్లి గణేష్, రాములు, భిక్షపతి, అజ్జుయాదవ్, గయాజుద్దీన్, బైరి సాయి కిరణ్, మున్నా తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పుల్కల్‌లో సమ్మె నిర్వహిస్తున్న విఓఏలు

## 20వ రోజుకు చేరిన విఓఏల సమ్మె

**పుల్కల్, మే 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్‌కల్‌లోని ఇందిరా క్రాంతి పథకం కార్యాలయ ఆవరనలో విఓఏలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శనివారంతో 20 రోజులకు చేరుకుంది. చిన్నారులతో, దీర్ఘకాల వ్యాధులైన డయాబెటిక్, బిపి వ్యాధులతో అర్థాకలితో మండుటెండల్లో, కురుస్తున్న వర్షంలో నిరవధిక సమ్మెలో కర్చుంటున్నా ప్రభుత్వానికి తమపై కనికరం రాకపోవడం విస్మయాన్ని కల్గిస్తోందని విఓఏల మదన పడుతున్నారు. తమ వేతనం 26వేల రూపాయలకు పెంచాలని, 10 లక్షల రూపాయల సాధరణ భీమా అమలు చేయాలని, సెర్ప్ ఉద్యోగులుగా గురించి ఐడి కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. చిన్న సంఘాలకు రావాల్సిన వడ్డీ లేని రుణాలు శ్రీనిధి రుణాలు, అభయహస్తం డబ్బులు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం తమ న్యాయమైన కోరికలు తీర్చేవరకు సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు.

## పుల్కల్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌చారి

**పుల్కల్, మే 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్‌లో శనివారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్ చారి గ్రామ ఉప సర్పంచ్ నర్సింలుతో కలిసి ప్రారంబించారు. ఈ సంరద్భంగా ఎంపిటిసి, ఉప సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళారులకు వద్దు అమ్ముకుని నష్టపోవద్దని, కేంద్రానికి తరలించి మద్దతు ధర అందుకుని లబ్ధిపొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, రైతులుపాల్గొన్నారు.

## వర్షాలతో నష్టపోయిన రైతులకు ఆదుకోవాలి

**-అధికారులకు టిజెఎస్ ఇంచార్జి ఆశప్ప**



బిక్షపతికి వినతి పత్రం అందచేస్తున్న టిజెఎస్ ఇంచార్జి ఆశప్ప

**జహీరాబాద్, మే 6, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో పంటులు పాడై ఆర్థికంగా ఇబ్బందులకు గురైన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాణ జనసమితి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఆశప్ప డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఆర్‌డిఓ, వ్యవసాయ కార్యాలయంలో ఏడిఓ బిక్షపతికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆశప్ప మాట్లాడుతూ భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఝరాసంగం, కోహీర్ మండలాల పార్టీ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, అలీమ్, రైతు నాయకులు రాజురెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, సందీప్, వీరారెడ్డి, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుడిపై చర్యలకు డిమాండ్

**కంది, మే 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంది గ్రామంలోని శంకర్‌పల్లి రోడ్డులో గ్రామానికి చెందిన వ్యక్తి ప్రహారిగోడను నిర్మించుకుంటున్నాడని గ్రామస్థులు శనివారం ఇఓకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కాలనీ వాసులు జమాల్‌సాబ్, మోసిన్, యండి గౌస్, అసద్‌ఖాన్, ఆదిల్, చాంద్,ర సయ్యద్ అత్తార్, యండి నుమాన్‌లు పంచాతికి ఈఓకు ఫిర్యాదు చేశారు. పంచాయితీ అనుమతి లేకుండా ప్రహారి గోడ నిర్మిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గ్రామంలోని శేరి సంది రోడ్డును సైతం సదరు వ్యక్తి ఖబ్జా చేసినట్లు వారు ఆరోపించారు. అక్రమ నిర్మాణాలను అధికారులు వెంటనే నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## బొడ్రాయి స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్, మే 6 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఇందిరాపార్కు నుండి కోటమైసమ్మ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా బొడ్రాయి ఉన్న స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమవుతాయని, బొడ్రాయి ఉన్న స్థలంలో చుట్టూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మామిడి విద్యారాణి శ్రీధర్, అయ్యప్ప దేవాలయం కమిటీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు పోచయ్య, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తెలంగాణ కోసం మరో ఉద్యమం

**గజ్వేల్, మే 6 (ప్రభాతవార్త):** సామాజిక తెలంగాణ సాధన కోసం మరో ఉద్యమం చేపట్టాలని సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర నాయకుడు బి.ప్రసాద్‌గౌడ్, అంసోల్ లక్ష్మణ్, శంకర్‌లు పిలుపునిచ్చారు. శనివారం గజ్వేల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి మెదక్ జిల్లా సదస్సు సిద్దిపేటలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ బౌగోళిక తెలంగాణలో సామాజిక న్యాయం అందని ద్రాక్షగా మారిందన్నారు. సామాజిక తెలంగాణ సాధన కోసం పొలిటికల్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీచేసి దళిత బహుజనుల సత్తా చాటుతామన్నారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి మధు, దాసరి ఏగొండస్వామి, తుమ్మ శ్రీను, మంగిలిపల్లి శంకర్, బ్యాగరి వేణు, ఎల్లయ్య, సుల్తానా, రాకేష్‌నాయక్, నీరుడి ప్రసాద్, మన్నె కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్‌లో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం